క్లుప్తంగా

నేడు మండల సమావేశం

జి.మాడుగుల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో తేజరతన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్ని మండల స్థాయి అధికారులు సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



నూతన కార్యవర్గం

వై.రామవరం: యూటీఎఫ్ జిల్లా కోశాధికారి కె.కృష్ణ అధ్యక్షతన శుక్రవారం వై.రామవరంలో నిర్వహించిన మండల యూటీఎఫ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. మండల కమిటీ గౌరవ అధ్యక్షుడిగా బి.నూకరాజు, అధ్యక్షుగా ఎస్.వెంకటరమణ, సహ అధ్యక్షుడిగా పి.గంగాధరరెడ్డి, మహిళా సహాధ్యక్షుడిగా సీహెచ్.చంద్రకళ, ప్రధాన కార్యదర్శిగా పి.లక్ష్మణరెడ్డి, కోశాధికారిగా ఆర్.లక్ష్మణస్వామి, కార్యదర్శులుగా ఆర్.యోచన ఛాందిని, ఆర్.సోమరాజు, ఎస్.తమ్మన్నదొర, పి.దుర్గాప్రశన్న, బి.షీలాగీతాంజలి, ఆడిటర్‌గా వి.యాధిధ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారంతా ప్రమాణ స్వీకారం చేశారు.

సేంద్రియ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు



మంగలపాలెంలో పంట నమూనాలను సేకరిస్తున్న వ్యవసాయాధికారులు

గూడెంకొత్తవీధి: మార్కెట్‌లో ఎగుమతులకు వీలుగా రైతులు సేంద్రియ పంటలను పండించాలని మండల వ్యవసాయాధికారి మధుసూధనరావు అన్నారు. మంగలపాలెం గ్రామంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమం జరిగింది. గిరిజన రైతులు పండించే పంటలకు సేంద్రియ ధ్రువీకరణ కోసం పంటల నమూనాలను సేకరించారు. రైతులు పండించే సేంద్రియ పంటలకు మార్కెట్‌లో మంచి ధరలు లభించే అవకాశాలున్నాయని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంటల సాగులో అధిక దిగుబడుల కోసం అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

హుకుంపేట: గిరిజన యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన బిర్సా ముండా జయంతి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. ముందుగా బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మత్తు పదార్థాల జోలికి వెళ్లమని స్థానిక యువతచే ప్రతిజ్ఞ చేయించారు.ఎంపీటీసీ రమ, వైస్ సర్పంచ్ గోవింద్, వార్డు సభ్యులు వెంకట్, నాయకులు అనిల్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యతో సతమతం



కాంప్లెక్స్ రోడ్డులో స్తంభించిన ట్రాఫిక్

అరకులోయరూరల్: మండల కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రధాన రహదారిలో నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.శుక్రవారం వారపు సంత కావడంతో ఆర్టీసీ రోడ్డులో వాహనాలను ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. దీంతో గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి. ట్రాఫిక్ స్తంభిస్తోందని స్థానికులు చెబుతున్నారు. వాహనాలు తప్పించుకుని వెళ్లేందుకు పాదచారులు నానా అవస్థలు పడుతున్నామని, ఈ క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బిర్సా జీవితం అందరికీ ఆదర్శం



పాడేరులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు తదితరులు

ఘనంగా బిర్సా ముండా జయంతి

అరకులోయ రూరల్: గిరిజన జాతుల స్వాతంత్ర సమరయోధుడు బిర్సా ముండా జయంతిని జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ, గిరిజన, ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు మాట్లాడుతూ ఆదివాసీ ఉద్యమ జ్వాలా అడవితల్లి ముద్దుబిడ్డ బిర్సా ముండా బ్రిటీష్ సామ్రాజ్యవాద దోపిడీ శక్తుల పాలిట తిరుగుబాటు బావుటా ఎగురవేశారన్నారు. తెల్ల దొరలను పరుగులు పెట్టించి, స్వాతంత్ర్య సమర సాధనకు ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఆదివాసీ స్వరాజ్య పోరాటయోధుడిగా, భారత స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా గిరిజన పీడితులుగా ఆసరాగా నిలిచి పోరాటాలు చేశారన్నారు. బిర్సా ముండా పోరాటాం స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బిర్సా ముండా జయంతిని జనజాతి గౌరవ్ దివాస్‌గా ప్రకటించడ హర్షణీయమన్నారు. గిరిజన హక్కులు, చట్టాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివాసీ చట్టాల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. బిర్సా ముండా ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు.

అరకులోయ మండలంలోని బోసుబెడ్డలో జరిగిన బిర్సా ముండా జయంతి కార్యక్రమంలో గ్రామంలో నిర్మించిన సమావేశ మందిరానికి బిర్సా ముండా పేరుతో నామకరం చేసి సర్పంచ్ ఎం.జ్యోతి, స్థానికులు ప్రారంభించారు. వైస్ సర్పంచ్ గాసి, వైఎస్సార్ సీపీ నాయకులు బాలరాజు,వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి(అరకులోయ రూరల్): మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ శెట్టి నీలవేణి, జెడ్పీటీసీ సభ్యుడు దీసరి గంగరాజు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండలంలోని కంద్రుమ్, గుంటసీమ, పోతంగి, కితలంగి, కొర్ర, అరకు, కొర్రాయి, సొవ్వా ప్రాంతాల్లో జరిగిన వేడుకలో సర్పంచ్‌లు కె.హరి, గుమ్మ నాగేశ్వరరావు, వంతాల వెంకటరావు, సుబ్బారావు, అర్జున్, శారద, కొములు, సొయిత వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్‌రావు, ఎంపీడీవో ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని జరిగిన వేడుకలో ఎంఈవో కృష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, ఎంపీటీసీ సభ్యురాలు కమల, సర్పంచ్‌లు నీలకంఠం, రమేష్, నేతలు భాగత్‌రాం, మణి, పలు పార్టీల నేతలు పాల్గొన్నారు.

పాడేరు: జిల్లా కేంద్రంలో బీజేవైఎం, ఏబీవీపీ ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ చేపట్టారు. ఎం.గోపాలపాత్రుడు, కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు కె.ఉమా మహేశ్వరరావు,రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ సభ్యు లు కె.రమేష్ నాయుడులు, బీజేపీ నాయకులు రాజారావు, రామకృష్ణ, కృష్ణారావు, దొర, లక్ష్మయ్య పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని జరిగిన వేడుకలో సర్పంచ్ తల్లే సూరిబాబు, ఏపీవో కొండబాబు, దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్ర కమిటీ సభ్యుడు సమిరెడ్డి మాణిక్యం పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటసీలు బాలయ్య పడాల్, ఈవోఆర్‌డీ శ్రీనివాసరావు, కృష్ణారావు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండలంలోని జరిగిన వేడుకలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కుంజా దూలయ్య, నేతలు బాలురెడ్డి, అశోక్ పాల్గొన్నారు.



బోసుబెడ్డలో సమావేశ మందిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ జ్యోతి, గిరిజనులు



అనంతగిరిలో బిర్సా ముండా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి, జెడ్పీటీసీ గంగరాజు తదితరులు



జోలాపుట్టులో బిర్సా ముండా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఈవో కృష్ణమూర్తి, నేతలు



పాడేరులో బిర్సా ముండా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



నుర్మతిలో బిర్సా ముండా జయంతి వేడుకల్లో పాల్గొన్న ఏపీవో కొండబాబు తదితరులు



చింతపల్లిలో బిర్సా ముండా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

అరకులోయటౌన్: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్–2 పీవో వై.విజయలక్ష్మి జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రీన్ ఎర్త్ సంస్థ అందించిన పది పారిజాతం మొక్కలను శుక్రవారం నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని కోరారు. ఎన్ఎస్ఎస్ పీఓ విజయలక్ష్మీ మాట్లాడుతూ ఏటా తన జన్మదినాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటుతున్నట్టు చెప్పారు. ప్రతిఒక్కరూ తమ శుభకార్యాల్లో కూడా మొక్కలు నాటే సంస్కృతి అలవర్చుకోవాలని కోరారు. ఎన్ఎస్ఎస్ పీఓలు అనిత కుమారి, నాగబాబు, అధ్యాపకులు లచ్చన్న, కామేశ్వరరావు, అప్పారావు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.



కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న దృశ్యం

వినియోగదారులకు తప్పని అవస్థలు

బీఎస్ఎన్ఎల్ సెల్ సిగ్నళ్లకు అంతరాయం



కొమ్మంగిలో నిరుపయోగంగా ఉన్న టవర్

చింతపల్లి: మండలంలో గల కొమ్మంగి పంచాయతీ కేంద్రంలో గల బీఎస్ఎన్ఎల్ సెల్‌టవర్‌ను విని యోగంలోనికి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. మారుమూల ఉన్న కొమ్మంగి పంచాయతీ కేంద్రంలో గిరిజనులకు అన్ని విధాలుగా సమాచార వ్యవస్థను అందుబాటులోనికి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ సెల్ టవర్‌ను ఏర్పాటు చేశారు. కొంత కాలం పనిచేసిన టవర్ గత రెండేళ్లుగా పనిచేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెల్ సిగ్నల్స్ అందక నానా అవస్థలు పడుతున్నామని, అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు తప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి సేవలను అందుబాటులోనికి తీసుకురావాలని కోరుతున్నారు.

సంగంవలసలో ఘనంగా వనసమారాధన



సంగంవలసలో వనభోజన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత మూర్తి, నేతలు

ముంచంగిపుట్టు: మండలంలోని పనసపుట్టు పంచాయతీ సంగంవలస గ్రామంలో జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర ఆర్థిక సహకారంతో కార్తీక వన భోజనాల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. 800 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా భక్తులతో కలిసి వైఎస్సార్‌సీపీ నాయకులు స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో వనసమారాధన కార్యక్రం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర భర్త, మండల వైఎస్సార్‌సీపీ నేత జల్లిపల్లి మూర్తి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. కార్తీక వన భోజనాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. సనాతన ధర్మాల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణపై రానున్న తరాలకు అవగాహన కల్పించాలన్నారు. సర్పంచులు నోయిన, నీలకంఠం, నరసింగరావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, మండల పార్టీ అధ్యక్షుడు పద్మారావు, నేతలు అర్జున్, తిరుపతిరావు, అప్పారావు, భగత్‌రాం, జయదేవ్, దేవా, రాంప్రసాద్, సాధురాం, జగన్నాథం పాల్గొన్నారు.

బీపీహెచ్‌యూ భవన నిర్మాణానికి శంకుస్థాపన

కొయ్యూరు: మండలంలోని రాజేంద్రపాలెంలో నిర్మించనున్న బీపీహెచ్‌యూ (బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్) భవనాన్ని ఎంపీపీ బడుగు రమేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.50లక్షలతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. వైద్య సిబ్బంది క్వార్టర్లు పాడయ్యాయని, వాటి స్థానంలో కొత్తవి నిర్మించాలని కోరారు. కాకరపాడు నుంచి కొయ్యూరు వరకు గతం నుంచి ప్రతిపాదనగా ఉన్న రోడ్డును విస్తరించాలని ఆయన ఆర్అండ్‌బీ చింతపల్లి డీఈ రామారావును కోరారు.దీనిపై గతంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. వైస్ ఎంపీపీ అంబటి నూకాలు, సర్పంచ్ పీటా సింహాచలం, వైద్యులు సంపత్‌బాబు, సీహెచ్‌వో ప్రశాంత్, ఆర్అండ్‌బీ ఇన్‌చార్జి జేఈ జయరాజు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ రమేష్, వైస్ ఎంపీపీ నూకాలు, ఆర్అండ్‌బీ డీఈ రామారావు తదితరులు

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

గూడెంకొత్తవీధి: జర్రెల గ్రామంలో ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ అడపా ప్రియాంకతో కలిసి ఫ్రైడే–డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

కూనవరం: టేకులబోరులో ఫ్రైడే–డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కె.ఆర్.విజయ ఆధ్వర్యంలో చెత్తా చెదారాన్ని తొలగించే పనులు చేశారు. ఈఓఆర్‌డీ రామాంజనేయ ప్రసాద్, కార్యదర్శి సురేష్, సీడీపీవో నాగమణి, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



టేకులబోరులో శ్రమదానం నిర్వహిస్తున్న సిబ్బంది



జర్రెలలో పారిశుధ్య పనులు పర్యవేక్షిస్తున్న ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ ప్రియాంక

అధ్వాన రహదారులతో అవస్థలు



లక్కవరం గ్రామ రహదారి దుస్థితి

చింతపల్లి: మండలంలోని కిటుముల పంచాయితీ పరిధిలోని శివారులో ఉన్న లక్కవరం గ్రామానికి రహదారి సౌకర్యం లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో 30 గిరిజన ఆదివాసీ కుటుంబాలు పోడు వ్యవసాయమే ఆధారంగా జీవనాన్ని కొనసాగిస్తున్నారు. పంచాయతీ కేంద్రానికి సైతం ఏ పని నిమిత్తం రావాలన్నా కిలోమీటర్లు దూరం కాలి నడకన రావాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండపై గల ఈ గ్రామం నుంచి కాలినడకన ఇబ్బందులు పడతూ రాళ్లు తేలిన రోడ్డు మీదుగా కిందకు రావడానికి అనేక ఇబ్బందులు పడాల్సివస్తోందని వాపోతున్నారు.గ్రామంలో ఎవరికి అనారోగ్యం సోకినా డోలి మోతపై కాలి నడకన రోడ్డు సౌకర్యం ఉన్నంత వరకు తీసుకెళ్లి అక్కడి నుంచి లంబసింగి, తాజంగి పీహెచ్‌సీలకు మోసుకు రావడం తప్పితే గ్రామంలోనికి అంబులెన్సు వచ్చే అవకాశం లేదని చెబుతున్నారు. ఇప్పటికే పలుమార్లు అదికారులు దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి పూర్తి స్థాయి రహదారి సౌకర్యానికి చర్యలు చేపట్టాలని గిరిజనులు కోరుతున్నారు.

ముంచంగిపుట్టు: మండలంలో గల అత్యంత మారుమూల బుంగాపుట్టు పంచాయతీ చుట్టుగొంది గ్రామానికి సరైన రహదారి లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వి.భాస్కరరావు, వి.లక్ష్మణ,చైతోనో,హరిబాబు,క్రిష్ణరావు,మూర్తి,లోకినాథ్ తదితరులు మాట్లాడుతూ గ్రామంలో 50 పీవీటీజీ కుటుంబాలు నివసిస్తున్నాయన్నారు. బుంగాపుట్టు పంచాయతీ కేంద్రం నుంచి చుట్టుగొంది గ్రామానికి 5కిలోమీటర్లు దారి దారుణంగా ఉందంటున్నారు. పెద్ద పెద్ద గోతులతో మట్టి రోడ్డుతో దర్శనమిస్తుందని చెబుతున్నారు. ఈ మార్గంలో వాహనం వెళ్లలేని పరిస్థితి ఉందంటున్నారు. మట్టి రోడ్డుతో అవస్థలు పడుతున్నామని, రేషన్ సరకులు పొందేందుకు, వ్యవసాయ ఉత్పత్తులు మండల కేంద్రానికి తరలించేందుకు, అనారోగ్యం వస్తే ఆస్పత్రికి రోగులను తీసుకువెళ్లేందుకు పడరాని పాట్లు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామంలోని రహదారిలో కల్వర్టు కొట్టుకుపోవటంతో పూర్తిగా వాహన రాకపోకలు స్తంభించాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చుట్టుగొందికి పక్క రహదారి వేయాలని, కల్వర్టు బాగు చేయాలని వారు కోరుతున్నారు.



వర్షాలకు కొట్టుకుపోయిన చుట్టుగొంది కల్వర్టు

పుస్తక పఠనంతో విజ్ఞానం



డుంబ్రిగుడలో పుస్తకాలను ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

సాక్షి,పాడేరు: జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రంథాలయాల్లోను గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రంథాలయాల ఆవశ్యకత, అందిస్తున్న సేవలపై విస్తృత ప్రచారం చేస్తున్నారు. పాఠశాలల విద్యార్థులను గ్రంథాలయాలకు తీసుకువచ్చి అందుబాటులో ఉన్న అన్ని రకాల పుస్తకాలు, రోజువారి దినపత్రికలపై అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా కేంద్రం పాడేరులోని గ్రంథాలయంలో వారోత్సవాల రెండవ రోజు శుక్రవారం విద్యార్థులకు పుస్తక పఠనం చేయించారు. గ్రంథాలయాధికారి మోరి సత్యవతి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి సత్యవతి మాట్లాడుతూ పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పొందవచ్చన్నారు. విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు.

డుంబ్రిగుడ: గ్రంథాలయల వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో కథల పుస్తకాలు, కాంపిటీషన్ ఎగ్జామ్ పుస్తకాలతో పాటు పలురకాల పుస్తకాలను ప్రదర్శనలో ఉంచారు. వీటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి ఎస్.సునీత మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి దేవాలయాలని, ప్రతిరోజు విద్యార్థులు గ్రంథాలయంలో సందర్శించి విలువైన పుస్తకాలను చదివి విజ్ఞానం పెంపొందించుకోవాలని కోరారు. స్థానిక ప్రభుత్వ జూనియార్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పాడేరు గ్రంథాలయంలో పుస్తక పఠనంలో విద్యార్థులు

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు



పాతపాడేరులో హోమంలో భక్తులు

సాక్షి,పాడేరు: కార్తీక మాసంలోని పవిత్ర కార్తీక పౌర్ణమిని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. జిల్లాలోని అన్ని శివాలయాలకు భక్తులు వేకువజామునే తరలివెళ్లి శివ పరమాత్ముడికి ప్రత్యేక అభిషేకాలు జరుపుకున్నారు.ప్రతీ ఇంట్లో మహిళలు కార్తీక నోములు చేపట్టారు.ఈ సందర్భంగా ముత్తైదువలను పేరంటాలుగా పిలిచి వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. శివ నామస్మరణతో శివాలయాలు హోరెత్తాయి. సాయంత్రం శివాలయాల్లో సహస్ర దీపార్చన కార్యక్రమాలు జరిగాయి. ఆకాశదీపం వెలిగించి మహా శివునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. జిల్లా కేంద్రమైన పాడేరులోని ఆలయంలో వైఎస్సార్‌సీపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, డాక్టర్ నరసింగరావు, ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలం నాయుడు, రమాదేవి దంపతులు భక్తులకు ఉచిత ప్రసాదాలను పంపిణీ చేసారు.

హుకుంపేట: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, ఆధ్యాత్మిక కేంద్రం మత్యగుండం మత్యలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమిని భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహించారు మత్స్యదేవతలకు ప్రసాదాలు సమర్పిస్తు సందడి చేశారు.

చింతపల్లి/గూడెం కొత్తవీధి/సీలేరు/రంపచోడవరం/ వై.రామవరం/కూనవరం/రాజవొమ్మంగి : చింతపల్లి మండలంలోని అంతర్లలో గల అనాధేశ్వర ఆలయంలో భక్తులు పూజా కార్యక్రమాలను చేపట్టారు. గూడెంకొత్తవీధి మండలంలోని అద్దరవీధి, ఆర్వీ నగర్ శివాలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. సీలేరులోని ఉమామహేశ్వర స్వామి ఆలయంలో దీపోత్సవం ఘనంగా జరిగింది. రంపచోడవరంలోని మద్దివీడు భ్రమరాంబికా సమేత చంద్రమౌళేశ్వర స్వామి ఆలయం, రంప భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయం లక్ష దీపోత్సవం పూజలు నిర్వహించారు. ఐ.పోలవరం వేంకటేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం, కార్తీక దీపోత్సవం కార్యక్రమం జరిగింది ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు,దీపోత్సవం, జ్వాల తోరణం కార్యక్రమాలు నిర్వహించారు.వై.రామవరం మండలంలోని పూతిగుంట పరమేశ్వరుని, గుర మంద విశ్వనాధుని ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. కూనవరంలోని శబరి దుర్గాంబ సంఘమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజవొమ్మంగి మండలంలోని శివాలయాలు భక్తులతో కళకళలాడాయి. స్వామి వారికి పూజలు చేసేందుకు భక్తులు బారులుతీరారు.



సీలేరులోని ఆలయం వద్ద భక్తులు



రాజవొమ్మంగిలో దీపారాధన చేస్తున్న భక్తులు



రంపచోడవరంలో పూజలు చేస్తున్న భక్తులు



ఆర్వీ నగర్ శివాలయంలో పూజలు



కూనవరంలో ధ్వజస్తంభం వద్ద దీపారాధనలో భక్తులు